మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా?
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా?
సంచలన కథనాలకు కేరాఫ్ గా నిలిచిన
ఇది కద నిజం
తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో సంచలనముగా దూసుకెళ్తున్న ఇది కద నిజం తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు
జిల్లా ఇన్చార్జులు మరియు విలేకరులు కావలెను
మా ప్రత్యేకతలు:
నిజాయితీతో కూడిన జర్నలిజం
ప్రజల పక్షాన నిరంతర పోరాటం
సంచలనాత్మక, ప్రత్యేక కథనాలకు ప్రాధాన్యం
పల్లె నుండి పట్టణం వరకు ప్రజా సమస్యలపై కవరేజ్
విలేకరులకు స్పెషల్ గుర్తింపు
నిజం మా ఆయుధం... ప్రజలే మా బలం...
మీ ప్రాంత సమస్యలను మా దృష్టికి తీసుకురండి... ప్రజా గొంతుకగా కలిసి పోదాం!
6300490170, 9848983329
www.edikadanijam.com
నిజం కోసం... సమాజం కోసం... ఇది కద నిజం...

Registered No : APTEL/25/A0818

ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా?
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా?
సంచలన కథనాలకు కేరాఫ్ గా నిలిచిన
ఇది కద నిజం
తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో సంచలనముగా దూసుకెళ్తున్న ఇది కద నిజం తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు
జిల్లా ఇన్చార్జులు మరియు విలేకరులు కావలెను
మా ప్రత్యేకతలు:
నిజాయితీతో కూడిన జర్నలిజం
ప్రజల పక్షాన నిరంతర పోరాటం
సంచలనాత్మక, ప్రత్యేక కథనాలకు ప్రాధాన్యం
పల్లె నుండి పట్టణం వరకు ప్రజా సమస్యలపై కవరేజ్
విలేకరులకు స్పెషల్ గుర్తింపు
నిజం మా ఆయుధం... ప్రజలే మా బలం...
మీ ప్రాంత సమస్యలను మా దృష్టికి తీసుకురండి... ప్రజా గొంతుకగా కలిసి పోదాం!
6300490170, 9848983329
www.edikadanijam.com
నిజం కోసం... సమాజం కోసం... ఇది కద నిజం...

బుధవారం 14-10-2026 | పేజీలు : 4 | వెల:2/- | సంపుటి:2 | సంచిక : 118 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

పండుగ వేళ పట్టణాలకు తీపికబురు



2 లో

- మున్సిపాలిటీలకు రూ.296 కోట్ల నిధులు విడుదల
- పండుగ వేళ పట్టణ స్థానిక సంస్థలకు తీపికబురు
- 16వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు నిధుల కేటాయింపు
- చెత్త తొలగింపు, వ్యర్థాల నిర్వహణకు ప్రాధాన్యం
- తాగునీటి సరఫరా వ్యవస్థల మెరుగుదలకు నిధులు
- పాత మోటార్లు, పైప్‌లైన్ల మరమ్మతులకు అవకాశం
- పెండింగ్ అభివృద్ధి పనులకు త్వరలో ఊపందుకోనున్న వేగం

కాంగ్రెస్‌ది డ్రామాల రాజకీయం

- కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు
- రాహుల్‌పై తీవ్రస్థాయిలో ఫైర్
- రేవంత్ వ్యాఖ్యలపై సెటైర్లు
- కాంగ్రెస్‌ది రాచరిక ధోరణి
- ఓట్ల తొలగింపుపై ఆధారాలేవీ?
- ఈవీఎంలపై కాంగ్రెస్
- బురదజల్లుతోందని విమర్శ
- ఢిల్లీ నిరసనలతో ప్రజలకు ఇబ్బందులు



న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (ఇది కద నిజం): కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు ఢిల్లీలో నిరసనల పేరుతో చేస్తున్న డ్రామాలను దేశ ప్రజలు అసహ్యించుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. దేశంలో అరాచకం సృష్టించేందుకు.. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టులు, ఇతర ప్రతిపక్ష పార్టీలు దుర్వినియోగం చేస్తున్నాయని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ తన స్థాయిని మరిచి దిగజారి వ్యవహరిస్తున్నారని దీన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. గతంలో లోక్ సభ స్పీకర్ రాజీనామా చేయాలని పార్లమెంటులో హైడ్రామా నడిపి, నవ్వుల పాలయ్యారని ఇప్పుడు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ, అమిత్ షా, అజిత్ దోవల్, మోహన్ భగవత్ మా టార్గెట్ అంటూ బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. భారత దేశం ఏమైనా సోనియా కుటుంబ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాపర్టీనా అని ప్రశ్నించారు.

2 లో

ఆధార్ ఉంటేనే ఉచిత కరెంట్!

- ఢిల్లీ సర్కార్ కీలక ఉత్తర్వులు
- అక్రమ రాయితీలకు అడ్డుకట్ట
- అసలైన లబ్ధిదారుల గుర్తింపునకు చర్యలు
- ఆన్‌లైన్‌లో ఆధార్ వివరాల సమర్పణ
- ఎన్‌రోల్‌మెంట్ ఐడీతోనూ అవకాశం
- 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- 400 యూనిట్ల వరకు 50 శాతం రాయితీ

2 లో

లైంగిక వేధింపుల ఆరోపణలు.. కాంగ్రెస్ ఎంపీపై కేసు!

- కాంగ్రెస్ ఎంపీపై లైంగిక వేధింపుల కేసు నమోదు
- జేఎన్‌యూ ఫిర్యాదుతో రంగంలోకి ఢిల్లీ పోలీసులు
- 11 మంది విద్యార్థినుల నుంచి ఫిర్యాదులు
- నివాసానికి పిలిచి వేధించేందుకు యత్నించారని ఆరోపణలు
- ఆరోపణలపై అంతర్గత కమిటీ విచారణ
- ఆరోపణలు నిజమని తేలడంతో ఉద్యోగం నుంచి తొలగింపు
- కాంగ్రెస్‌పై, రాహుల్ గాంధీపై బీజేపీ నేతల తీవ్ర విమర్శలు



2 లో

న్యూస్ డెస్క్,12 అక్టోబర్ (ఇది కద నిజం): జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్, కాంగ్రెస్ ఎంపీ అంగోంచా బిమోల్ అకోయిజంపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. వర్సిటీ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వసంత్ కుంజ్ నార్త్ పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్లు 75, 75(1)(i), 75(1)(iv), 79 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

రాహుల్‌కు సుప్రీంలో భారీ ఊరట!

- రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట
- పరువు నష్టం కేసు విచారణపై స్టే
- మోదీపై వ్యాఖ్యలతో నమోదైన కేసు
- ప్రతివాదులకు నాలుగు వారాల గడువు
- ఫిర్యాదుదారుడి అర్హతపై వాదనలు
- వ్యాఖ్యలపై పరిశీలన చేస్తామన్న ధర్మాసనం
- ట్రయల్ కోర్టు విచారణకు తాత్కాలిక బ్రేక్

2 లో

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీపై కాంగ్రెస్ ఫోకస్!

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ ప్రత్యేక ఫోకస్
- వచ్చే మార్చిలో రెండు స్థానాలకు ఎన్నికలు
- ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన అధికార పార్టీ
- ఆరు ఉమ్మడి జిల్లాల్లో ఓటర్ల నమోదుపై నజర్
- అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కోఆర్డినేటర్ల నియామకం
- సమన్వయంతో ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశాలు
- నియామక ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి: టీపీసీసీ అధ్యక్షుడు

2 లో

సీజేపీ నిరసనల వెనుక పాక్ ఫేక్ గేమ్?



2 లో

న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (ఇది కద నిజం): ఢిల్లీలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా జరిగిన నిరసనల సమయంలో "ఫేక్ కంటెంట్" ఇంటర్నెట్‌ను ముంచెత్తింది. ఇలా నకిలీ వార్తల్ని, కథనాలను ప్రచారం చేసిన సోషల్ మీడియా ఖాతాలపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

6 కార్పొరేషన్లపై జనసేన గురి!



2 లో

- 6 కార్పొరేషన్లు, 26 మున్సిపాలిటీలపై జనసేన కన్ను
- స్థానిక ఎన్నికల్లో సీట్ల కోసం జనసేన ప్రతిపాదన
- పవన్ కల్యాణ్‌తో టీడీపీ నేతల కీలక చర్చలు
- పార్టీ బలం, గత ఎన్నికల ఓట్ల శాతమే ప్రాతిపదిక
- సీట్ల సర్దుబాటుపై పవన్ కల్యాణ్ దిశానిర్దేశం



రైతుల కరెంట్‌తో సర్కార్ చెలగాటం!

- రైతుల మెడకు డిస్కమ్ ఉచ్చు బిగింపు
- రెండు వేల మందితో లక్షల కనెక్షన్లు ఎలా
- రైతుల నెత్తిన అప్పుల భారం మోపే కుట్ర
- రాత్రివేళ రైతులను చీకట్లోకి నెట్టే యత్నం
- ఉచిత విద్యుత్‌పై సర్కార్ కొత్త ఎత్తుగడ
- రైతుల అభ్యంతరాలు బేఖాతరు చేసిన సర్కార్
- జీవో 17 వెనుక అసలు వ్యూహమేంటి
- జీవో17 ఉపసంహరించాలి.హరీశ్‌రావు డిమాండ్

న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (ఇది కద నిజం): రాష్ట్రంలో మ్నరీడో విద్యుత్ పంపిణీ సంస్థగా ఏర్పాటైన తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఆర్ పీడీసీఎల్) ఉద్యోగులు, విద్యుత్ పంపిణీ నెట్ వర్క్, ఆస్తులు, అప్పులు, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు ఇతర బాధ్యతలను బదిలీ చేస్తూ ప్రభుత్వం జీవో 17ను జారీ చేయడంపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రైతు డిస్కమ్ పేరుతో ఉచిత విద్యుత్ కు ఎసరు పెట్టే కుట్ర అని మాజీ మంత్రి బిఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసిన ఆయన.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సహా ఇతర రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, విద్యుత్ రంగ నిపుణులు, సామాజికవేత్తలు, రైతులు లేవనెత్తుతున్న అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ రైతు డిస్కమ్ ఏర్పాటు చేస్తూ జీవోజారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

మిగతాది 2 లో..

సింగరేణి కార్మికులకు సొంతిల్లు!



2 లో

న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (ఇది కద నిజం): సింగరేణిలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు సూదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్నాయని కొన్ని అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. పెండింగ్ లో ఉన్న 300 కారుణ్య నియామకాలు 15 రోజుల్లో పూర్తి చేస్తామని అలాగే అలియాస్ పేర్ల అంశానికి సంబంధించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపబోతున్నామని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ప్రజాభవన్ లో మీడియాతో ఆయన మాట్లాడారు.

స్థానిక ఎన్నికలపై వైసీపీ పిటిషన్లు

- హైకోర్టును ఆశ్రయించిన వైసీపీ
- పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాలు
- 24 గంటల వెబ్‌కాస్టింగ్ కోరిన పార్టీ
- సీసీటీవీలు, మైక్రో అబ్జర్వర్లకు డిమాండ్
- అభ్యర్థులకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి
- ధ్రువపత్రాల జారీలో అడ్డంకులపై ఫిర్యాదు



న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (ఇది కద నిజం): ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి వైసీపీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు ఏపీ హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ పలు కీలక అంశాలను న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది.

2 లో

Registered No : APTEL/25/A0818

ఇది కద నిజం

బుధవారం 14-10-2026

ఆధార్ ఉంటేనే ఉచిత కరెంట్!



న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (ఇది కద నిజం): దేశ రాజధాని ఢిల్లీ లో ఉచిత విద్యుత్ రాయితీ పథకం ప్రయోజనాలను పొందుతున్న వినియోగదారులకు ఢిల్లీ ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. విద్యుత్ రాయితీని పొందేందుకు ఆధార్ గుర్తింపును తప్పనిసరి చేసింది. రోజురోజుకూ పెరుగుతున్న లబ్ధిదారుల సంఖ్య, ప్రభుత్వ ఖజానాపై పడుతున్న విద్యుత్ భారాన్ని నియంత్రించడంతో పాటు పథకంలో పారదర్శకతను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకుంది.

అసలైన లబ్ధిదారులను గుర్తించేందుకే..

ఢిల్లీ విద్యుత్ శాఖ విడుదల చేసిన అధికారిక నివేదికల ప్రకారం.. ఆధార్ చట్టం-2016 లోని సెక్షన్ 7 కింద ఈ ఉత్తర్వులను జారీ చేశారు. ఒకే వ్యక్తి పేరిట భారీగా విద్యుత్ కనెక్షన్లు తీసుకుని అక్రమంగా రాయితీలు పొందుతున్న వారిని అరికట్టడమే దీని ప్రధాన ఉద్దేశమని అధికారులు వెల్లడించారు. అయితే, వినియోగదారులు నిర్దేశిత ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తమ ఆధార్ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఒకవేళ ఆధార్ కార్డ్ లేని పక్షంలో, ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడీ అంటే 14 అంకెల ఎన్‌రోల్‌మెంట్ సంఖ్య ద్వారా కూడా రాయితీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. కాగా, ఢిల్లీలో ప్రస్తుతం నెలకు 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించే వారికి 100 శాతం ఉచిత విద్యుత్, అలాగే 201 నుంచి 400 యూనిట్ల వరకు వినియోగించే వారికి 50 శాతం వరకు రాయితీ లభిస్తున్న విషయం తెలిసిందే.

6 కార్పొరేషన్లపై జనసేన గురి!



న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (ఇది కద నిజం): రాబోయే ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6 కార్పొరేషన్లు, 26 మున్సిపాలిటీలను కేటాయించాలని జనసేన నాయకత్వం కోరుతున్నట్లు తెలుస్తోంది. స్థానిక ఎన్నికల్లో సీట్ల కేటాయింపు, సర్దుబాటుపై జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో టీడీపీ నేతలు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు జరిపిన చర్చలు తాజాగా ముగిశాయి. దీంతో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. క్షేత్రస్థాయిలో పార్టీ బలం, గత ఎన్నికల్లో సాధించిన ఓట్ల శాతాన్ని దృష్టిలో ఉంచుకుని సీట్లు కేటాయించాలని టీడీపీ ముందు జనసేన నేతలు ప్రతిపాదన పెట్టినట్లు సమాచారం.

అయితే, ఈ సీట్ల సర్దుబాటుపై తుది నిర్ణయం తీసుకునే విషయంలో పవన్ కల్యాణ్ స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ అంశంపై మరింత లోతుగా చర్చించేందుకు జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, అలాగే లింగమనేనితో మాట్లాడాలని టీడీపీ నేతలకు ఆయన సూచించారు. త్వరలోనే నాదెండ్లతో జరగబోయే ఈ మలి విడత చర్చల తర్వాత, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సీట్ల కేటాయింపులపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

పండుగ వేళ పట్టణాలకు తీపికబురు



న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (ఇది కద నిజం): రాష్ట్రంలోని మున్సిపాలిటీలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. 16వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్రానికి కేటాయించిన నిధుల్లో నుంచి మున్సిపాలిటీల వాటా కింద రూ.296 కోట్లను ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని వివిధ పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు మార్గం సుగమమైంది.

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 16వ ఆర్థిక సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా, స్థానిక సంస్థలకు అందాల్సిన గ్రాంట్లలో రాష్ట్ర వాటాను ప్రభుత్వం సమకూర్చింది. ఆ నిధులను ప్రధానంగా పట్టణాల్లో పేరుకుపోతున్న చెత్తాచెదారం తొలగింపు, ఘన వ్యర్థాల నిర్వహణ, తాగునీటి సరఫరా వ్యవస్థల మెరుగుదల, లీకేజీల నివారణ, పాత మోటార్లు, పైప్‌లైన్ల మరమ్మతులు చేపట్టనున్నారు. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి వస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ, రాష్ట్రంలోని మున్సిపాలిటీలను మరింత ప్రగతిపథంలో నడిపించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ తాజా నిధుల విడుదలతో మున్సిపాలిటీల్లో పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న అభివృద్ధి పనులు ఊపందుకోనున్నాయి.

సింగరేణి కార్మికులకు సొంతిల్లు!

మొదటి పేజీ తరువాయి



ఇక నుంచి సింగరేణి కార్మికులకు మెడికల్ ఇన్ వాలిడేషన్ ఆయా ఏరియా ఆసుపత్రిలోనే జరుగుతుందన్నారు.

'నెహ్రూ కాలనీల' పేరుతో క్వార్టర్ల నిర్మాణం:

కార్మికుల సొంతింటి కలను సాకారం చేసేందుకు 'నెహ్రూ కాలనీల' పేరుతో క్వార్టర్ల నిర్మాణం, ఏరియా ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయికి మించి ఆధునీకరించి అత్యుత్తమ వైద్య సదుపాయాల కల్పనకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని భట్టి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులకు లాభాల్లో దసరా బోనస్ 34 శాతం ప్రకటించిన డిప్యూటీ సీఎం.. సింగరేణికి రూ.1,754 కోట్ల మేర లాభాలు వచ్చాయని, ఒక్కో ఉద్యోగికి రూ. 1,53,912 వస్తుందన్నారు. సింగరేణి శాశ్వత కార్మికులుగా 38 వేల మంది ఉన్నారని మరో 30 వేల మంది కాంట్రాక్ట్ వర్కర్లు ఉన్నాన్నారని చెప్పారు. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ కురూ. 5,500 బోనస్ ఇస్తామన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీపై కాంగ్రెస్ ఫోకస్!


TELANGANA PRADESH CONGRESS COMMITTEE

List of Assembly Wise Coordinators for the KHAMMAM Graduate Constituency

Sl. No.	Combined District	Name of the Assembly Constituency	Name of the Assembly Coordinator
1	Hyderabad	63-Jubilee Hills	Gollala Naveen Yadav
2	Hyderabad	64-Khairatabad (SC)	Dr.Ramesh Kumar
3	Hyderabad	65-Amberpet	K.Narayanatha Rao
4	Hyderabad	70-Secunderabad	Gaddam Vinod Kumar
5	Hyderabad	71-Nampally	Feroz Khan
6	Hyderabad	72-Karwan	Sanjay Jagtap
7	Hyderabad	73-Goshamahal	Nandakishore Vyas
8	Hyderabad	74-Charminar	Anwer Javed
9	Hyderabad	75-Yakutpura	Obedullah Kohetwal
10	Hyderabad	76-Bahadurpura	Ashwini Reddy Reddy
11	Hyderabad	77-Yakutpura	M.A. Faheem
12	Hyderabad	78-Malakpet	Mohd. Ghouse Tailor
13	Hyderabad	79-Karwan	Md.Faiz
14	Hyderabad	57-Chandrayangutta	Syed Nizamuddin
15	Hyderabad	58-Yakutpura	Md. Abdullah Sameer
16	Rangareddy	54-Pargi	G.T.Rammohan Reddy
17	Rangareddy	55-Vikarabad (SC)	Dr.Ch.Anand
18	Rangareddy	56-Mahbubnagar	Mallikarjuna Ranga Reddy
19	Rangareddy	58-Tandur	Manohar Reddy Rasineni
20	Rangareddy	59-Kodangal	Medikonda Sangaiah
21	Rangareddy	52-Vemulawada	Adi Srinivas
22	Rangareddy	53-Chennur (SC)	Dr.Vivekanand Rao
23	Rangareddy	54-Manchiryal	Mukkamala Dayakar
24	Rangareddy	55-Dowrella (SC)	Dr.Eswarapally Sobanbabu
25	Rangareddy	56-Mulugu	Mamidipally Sunil Rao
26	Rangareddy	57-Bhupalpalle	Gandra Satyanarayana Rao
27	Rangareddy	45-Gajwel	Thota Laxmi Kantha Rao
28	Rangareddy	47-Siddipet	Dr.Vijaya Ramana Rao
29	Rangareddy	48-Kukatpally	Pallidi Sanjeeva Reddy
30	Mahabubnagar	74-Wanaparthy	Krishna Reddy Vennam
31	Mahabubnagar	75-Gadwal	Sarala Venkateshwar Reddy
32	Mahabubnagar	76-Alampur (SC)	Vanapalli Gopal Reddy
33	Mahabubnagar	77-Nagarkurnool	Chilveru Kantaiah
34	Mahabubnagar	78-Achampet (SC)	Dr.Veeresh Krishna
35	Mahabubnagar	79-Nagarkurnool	Chilveru Devadhi Reddy
36	Mahabubnagar	80-Kollapur	Manchala Chandrakanth Reddy
37	Mahabubnagar	81-Nagarkurnool	Dr.Ramesh Reddy
38	Mahabubnagar	82-Wanaparthy	G.Megha Reddy

TELANGANA PRADESH CONGRESS COMMITTEE

List of Assembly Wise Coordinators for the WNGL-KNR-NLG Graduate Constituency

Sl. No.	Combined District	Name of the Assembly Constituency	Name of the Assembly Coordinator
1	Warangal	104-Parkal	Revuri Prakash Reddy
2	Warangal	105-Warangal West	Nayini Rajender Reddy
3	Warangal	106-Wardhannapet	Penumalla Yadagiri
4	Warangal	107-Warangal East	Bonala Surekha
5	Warangal	108-Bhupalpalle	B.V.Raghavulu
6	Warangal	109-Mulug (ST)	Lakshmi Narasimha Reddy Nalla
7	Warangal	110-Narsampet	Dr.Ramesh Reddy Kunta
8	Warangal	111-Mahabubabad (ST)	Dr.Bhukya Naik
9	Warangal	112-Narsimhapet	Dasoju Sravan Kumar
10	Warangal	113-Dornakal (ST)	Dr.Ramesh Reddy
11	Warangal	114-Khanapur Station	Dr. Kethavath Kavya
12	Khammam	115-Madhira (SC)	Dr.Ramesh Reddy Kommineni
13	Khammam	116-Wyra (ST)	Dr.Vivek Vagdhara Rao
14	Khammam	117-Sattupalle (SC)	Pongulati Srinivasa Reddy
15	Khammam	118-Khammam	Payam Venkateswarlu
16	Khammam	119-Palair (ST)	Bhukya Sankar
17	Khammam	120-Wyra (ST)	Bhukya Veeraiah
18	Khammam	121-Aswaraopeta (ST)	Dr.Ramesh Reddy
19	Khammam	122-Kothagudem	Dr.Mota Nageswara
20	Khammam	123-Yellandu (ST)	Dr.Vishnu Dhruvaraju
21	Khammam	124-Khammam	Dr.Ramesh Reddy Nandyala
22	Khammam	125-Khammam	Bathineni Sharath Naik
23	Palnadu	90-Nakrekal (SC)	Nalluri Venkaiah
24	Palnadu	91-Nalgonda	Nallamadu Padmavathi Reddy
25	Palnadu	92-Miryalaguda	Nallamadu Ahalya Kumar Reddy
26	Palnadu	93-Huzurnagar	Nallamadu Ahalya Kumar Reddy
27	Palnadu	94-Bhongir	Bussipati Anil Kumar Reddy
28	Palnadu	95-Nalgonda	Kunamneni Venkat Reddy
29	Palnadu	96-Munugode	Kunamneni Nagaraj Reddy
30	Palnadu	97-Nagarjuna Sagar	Kandulu Jayaveer Reddy
31	Palnadu	98-Devarakonda (SC)	Bandi Srinivas
32	Palnadu	99-Miryalaguda	Bandi Srinivasa Reddy
33	Palnadu	100-Nakrekal (SC)	Dr.Ravi Kumar Naik Nenavath
34	Palnadu	101-Suryapet	Ravireddy Sarvothama Reddy

రాహుల్‌కు సుప్రీంలో భారీ ఊరట!



న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (ఇది కద నిజం): ప్రధాని నరేంద్ర మోడీని ఉద్దేశించి గతంలో చేసిన వ్యాఖ్యలపై నమోదైన క్రిమినల్ పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి దిగువ ట్రయల్ కోర్టులో కొనసాగుతున్న విచారణ ప్రక్రియ పై అత్యున్నత న్యాయస్థానం మధ్యంతర స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. రాహుల్ గాంధీ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. ఫిర్యాదుదారునికి నేరుగా కేసు వేసే అర్హత లేదని, ఎవరినీ వ్యక్తిగతంగా నిర్దిష్టంగా లక్ష్యం చేయలేదని కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన న్యాయస్థానం, నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ, అప్పటివరకు తదుపరి విచారణను నిలిపివేస్తున్నట్లు ఆదేశించింది.

రాహుల్ గాంధీ గతంలో ప్రధాని మోదీని ఉద్దేశించి "చోరోం కే సర్దార్", "కమాండర్-ఇన్-థీఫ్" అంటూ చేసిన వ్యాఖ్యలు బీజేపీ కార్యకర్తలందరికీ అవమానించినట్లేనంటూ ఓ బీజేపీ కార్యకర్త క్రిమినల్ పరువు నష్టం దావా వేశారు. అయితే ట్వీట్లలో బీజేపీ పేరును గానీ, ఏ రాజకీయ పార్టీ సభ్యుల పేర్లను గానీ నిర్దిష్టంగా ప్రస్తావించలేదని, 'బాధిత వ్యక్తి' కాకుండా మూడో వ్యక్తి పిటిషన్ వేయడం చెల్లదని రాహుల్ తరఫు న్యాయవాదులు వాదించారు. ఈ వ్యాఖ్యలు క్రిమినల్ పరువు నష్టం పరిధిలోకి వస్తాయా లేదా అన్న అంశాన్ని తాము పరిశీలిస్తామని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు.. ట్రయల్ కోర్టు చర్యలకు బ్రేక్ వేయడంతో రాహుల్ గాంధీకి తక్షణ న్యాయపరమైన ఉపశమనం లభించినట్లయింది.

సీజేపీ నిరసనల వెనుక పాక్ ఫేక్ గేమ్?

మొదటి పేజీ తరువాయి



కొన్ని సోషల్ మీడియా అకౌంట్లు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ, దేశానికి వ్యతిరేకంగా కంటెంట్ క్రియేట్ చేశాయని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది.

ఇంటెలిజెన్స్ సమాచారం ప్రకారం, పాకిస్తాన్‌కు చెందిన పలు సోషల్ మీడియా అకౌంట్లు ఈ తప్పుడు కథనాల వ్యాప్తిలో చురుకుగా పాల్గొన్నట్లు అధికారులు గుర్తించారు. అక్టోబర్ 10న సర్ నిరసనల్లో మరణాలు సంభవించాయంటూ కొన్ని అకౌంట్లు ఫేక్ ప్రచారం చేశాయని పోలీసులు చెబుతున్నారు. భారతీయులుగా నటిస్తూ నకిలీ వీడియోలు, తప్పుదారి పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేసినట్లు గుర్తించారు. పుకార్లను వ్యాప్తి చేస్తూ.. ప్రజల్లో ఆందోళన, అశాంతి సృష్టించే అవకాశం ఉన్నట్లు భావించిన సుమారు 500 సోషల్ మీడియా పోస్టుల్ని తొలగించినట్లు అధికారులు వెల్లడించారు.

అక్టోబర్ 10న జంతర్ మంతర్ వద్ద నిరసన తెలియజేయడానికి వెళ్తున్న కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) కన్వీనర్ అభిజిత్ దీప్కే, కోకన్వీనర్లు అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్‌లను ఢిల్లీ పోలీసులు విమానంలో అరెస్ట్ చేశారు. ఆ తర్వాతి రోజు షరతులపై విడిచిపెట్టారు. మరోవైపు, సోమవారం సుప్రీంకోర్టుకు ఇండియా కూటమి నేతలు మార్చ్‌గా వెళ్లారు. దీనిపై కూడా ఢిల్లీ పోలీసులు రెండు ఎఫ్ఐఆర్లు నమోదు చేశారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ ఎస్ఎస్)లోని సెక్షన్ 163 కింద విధించిన ఆంక్షలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు నమోదయ్యాయి.

చంద్రబాబుతో విజయ్ భేటీ!



న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (ఇది కద నిజం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో తమిళనాడు సీఎం విజయ్ భేటీ అయ్యారు. విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న తర్వాత ఆయన నేరుగా సీఎం చంద్రబాబును కలిశారు. తెలుగు గంగ నీటి విడుదల అంశంపై చర్చించారు. ఈ సంవత్సరం చెన్నైకి 4.08 టీఎంసీల నీరు ఏపీ అందించింది. ప్రస్తుత పరిస్థితుల్లో మరింత నీటిని విడుదల చేయాలని చంద్రబాబును కోరారు. విజయ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన చంద్రబాబు.. నీటి లభ్యత ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఈ సమావేశంలో కేవలం తాగునీటి అంశమే కాకుండా, ఇరు రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనకరంగా మారే 'గోదావరి-కావేరి నదుల అనుసంధానం' ప్రాజెక్ట్ గురించి కూడా చర్చకు రావడం ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యతను సంతరించిపెట్టింది. నదుల అనుసంధానం ద్వారా భవిష్యత్తులో ఏర్పడే నీటి ఎద్దడిని నివారించవచ్చని, ఇరు రాష్ట్రాల రైతులకు ఇది ఎంతో మేలు చేస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు.

స్థానిక పోరుపై వైసీపీ కోర్టు ఫైట్!

మొదటి పేజీ తరువాయి

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద పారామిలటరీ బలగాలను ఏర్పాటు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని వైసీపీ తన పిటిషన్‌లో కోరింది.

రాష్ట్ర పోలీసుల జోక్యం లేకుండా, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ జరిగేలా చర్యలు తీసుకోవాలని వైసీపీ విజ్ఞప్తి చేసింది. అలాగే ఎన్నికల నిర్వహణలో పారదర్శకతను పెంచేందుకు 24 గంటల వెబ్‌కాస్టింగ్, సీసీటీవీ నిఘా ఏర్పాటు చేయడంతో పాటు మైక్రో అబ్జర్వర్లను నియమించేలా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు తగిన భద్రత కల్పించాలని కూడా వైసీపీ హైకోర్టును అభ్యర్థించింది. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అవసరమైన చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని వైసీపీ పిటిషన్‌లో పేర్కొంది.

మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులకు అవసరమైన పత్రాల జారీ విషయంలో అడ్డంకులు ఎదురవుతున్నాయని వైసీపీ మరో పిటిషన్‌లో పేర్కొంది. కమ్యూనిటీ సర్టిఫికెట్లు, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు (ఎన్‌వోసీలు), నో డ్యూస్ సర్టిఫికెట్ల జారీకి ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆరోపించింది. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు అవసరమైన ధ్రువపత్రాలను సకాలంలో జారీ చేసేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని హైకోర్టును కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, అభ్యర్థుల భద్రత, ఎన్నికల పర్యవేక్షణతో పాటు నామినేషన్లకు అవసరమైన ధ్రువపత్రాల జారీ వంటి అంశాలు వైసీపీ పిటిషన్లలో ప్రధానంగా ఉన్నాయి. ఈ వ్యవహారంలో హైకోర్టు ఎలాంటి ఆదేశాలు జారీ చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

రైతుల కరెంట్‌తో సర్కార్ చెలగాటం!

మొదటి పేజీ తరువాయి

దుర్మార్గ వైఖరికి నిదర్శనం:

వ్యవసాయానికి, గృహాలకు, పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు రైతు డిస్కమ్ పేరుతో మరో డ్రామాకు తెరతీయడం సిగ్గుచేటు అని, రైతు డిస్కమ్ ఏర్పాటు జీవో జారీ కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, దుర్మార్గ వైఖరికి నిదర్శనం అన్నారు. ఉచిత విద్యుత్ సరఫరాకు పాతరేసి, రైతు మెడకు ఉరేసేందుకేనా ఈ కుట్ర? అని నిలదీశారు. రైతు డిస్కమ్ ఏర్పాటు వల్ల రైతులకు ఒరిగే ప్రయోజనం ఏమిటి? రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఈ నిర్ణయం ఎలా దోహదపడుతుందో చెప్పకుండా మొండిగా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. సర్కార్ నిర్వాకంతో అన్నదాతలు మరింత ఇబ్బందుల్లోకి వెళ్తారని ఇప్పటికే ట్రాన్స్ఫార్మర్స్ కాలిపోతే దిక్కు లేదు..రేపు రైతు డిస్కంతో మరింత ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఎదురవబోతోందన్నారు. రైతు మెడకు రైతు డిస్కం ఉచ్చు కాబోతోందని.. ఉచిత విద్యుత్?పై చేతులెత్తేసేందుకే సర్కార్ కొత్త ఎత్తుగడ అని విమర్శించారు.

కేవలం 2,000 మంది సిబ్బందితో ఎలా సాధ్యం?

పంటలు ఎండి రైతు కన్నీరు పెడుతుంటే.. డిస్కంల పేరిట రేవంత్ సర్కార్ రాజకీయ చదరంగం ఆడుతున్నదని హరీశ్ రావు దుయ్యబట్టారు. జీవో ప్రకారం కొత్త డిస్కమ్ పరిధిలోకి 30,60,861 వ్యవసాయ కనెక్షన్లు, 512 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు, ఎచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి, మిషన్ భగీరథ.. మొత్తంగా 30,62,853 కనెక్షన్లు రైతు డిస్కంకి బదిలీ చేశారు. ఇంత భారీ వ్యవస్థ నిర్వహణ కేవలం 2,000 మంది సిబ్బందితో ఎలా సాధ్యం అవుతుంది? అని ప్రశ్నించారు. కేవలం 25శాతం థర్మల్ పవర్ అలకేషన్ తో రైతులకు సాగు, ప్రజలకు తాగు నీళ్లకు అవసరం అయ్యే భారీ విద్యుత్ వ్యవస్థ ఎలా నడుస్తుంది? 6,15,651 వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు, 2.51 లక్షల సర్క్యూట్ కిలోమీటర్ల వ్యవసాయ ఎల్‌టీ లైన్లు.. వీటి నిర్వహణకు సరిపడా సిబ్బంది లేకపోతే రైతుల కష్టాలకు ఎవరు బాధ్యత వహిస్తారు? అని ప్రశ్నించారు. రాష్ట్ర విద్యుత్ కేటాయింపుల్లో ఇప్పటికీ 53.28 శాతం థర్మల్ విద్యుత్తే ఉందని సౌర విద్యుత్తు వాటా 35.31 శాతం మాత్రమేనన్నారు. ఇందులో థర్మల్ 25 శాతం, సోలార్ 58 శాతం, హైడల్ మొత్తంగా 100 శాతం రైతు డిస్కమ్?కు కేటాయించారని పగటి పూట మాత్రమే సోలార్ విద్యుత్ ఉత్పత్తి అయితే, రాత్రి పూట ఉండదన్నారు.

రాత్రి పూట చీకట్లోకి నెట్టబోతున్నారా?:

రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పే ప్రభుత్వం.. పగటిపూట మాత్రమే విద్యుత్ ఇచ్చి, రాత్రివేళ రైతులను చీకట్లోకి నెట్టబోతోందా? అని ప్రశ్నించారు. 2325 ఎండబ్ల్యూ హైడల్ (జల విద్యుత్) పవర్ మొత్తం రైతు డిస్కమ్‌కే కేటాయించారు. కానీ ఈ హైడల్ పవర్ సాంకేతికంగా ఏడాదిలో కేవలం 3-4 నెలలు మాత్రమే అందుబాటులో ఉంటుందని అంటే మిగతా 8 నెలలు రైతు డిస్కమ్‌కి ఈ విద్యుత్ అందుబాటులో ఉండదు. అప్పుడు ఎలా నిర్వహిస్తారని నిలదీశారు. కొత్త డిస్కమ్‌కు భారీ రుణాలు, బకాయిలను కేటాయిస్తూ.. దాని ఆర్థిక స్థిరత్వంపై ప్రభుత్వం ఏం భరోసా ఇస్తోంది? ఈ అప్పుల భారం చివరకు రైతులపై పడేయాలని చూస్తున్నారా? అని ప్రశ్నించారు.

పరిపాలన ఖర్చుల భారం ఎవరిది?:

రైతు డిస్కమ్ పేరుతో వ్యవసాయ విద్యుత్ బాధ్యతలను వేరుచేసి, రేపు నష్టాల సాకుతో రైతులపై ఆంక్షలు విధించే ప్రమాదం లేదా? రైతులకు ఉచిత విద్యుత్ కొనసాగుతుందని, 24 గంటల సరఫరాలో ఎలాంటి కోతలు ఉండవని ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇవ్వగలదా? రైతుల అనుమానాలను నివృత్తి చేయకుండా ఏకపక్షంగా ముందుకు వెళ్లడం కుదరదన్నారు. కొత్త సంస్థ ఏర్పాటుతో అదనపు పరిపాలనా ఖర్చులు ఎంత? ఆ ఖర్చులను ఎవరు భరిస్తారు? ఆస్తులు, అప్పులు, ఉద్యోగుల బదిలీపై పూర్తి వివరాలను ప్రభుత్వం బహిర్గతం ఎందుకు చేయలేదని నిలదీశారు. రైతుల పేరుతో డిస్కమ్ ఏర్పాటు చేయడం గొప్ప కాదు.. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం ముఖ్యం. సంస్థల పేర్లు మార్చడం, కొత్త సంస్థలు ఏర్పాటు చేయడం కాదు.. రైతుల విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యమైతే వారి అభ్యంతరాలను పక్కనపెట్టి ఎందుకు ముందుకెళ్తున్నారు? ఉద్యోగ సంఘాలు, విద్యుత్ రంగ నిపుణులు లేవనెత్తిన సందేహాలకు సమాధానం చెప్పకుండా చాటు మాటుగా జీవో జారీ చేయడం వెనుక ఉద్దేశం ఏమిటి? అని నిలదీశారు. రైతు డిస్కమ్ ఏర్పాటు వెనుక రైతుల ప్రయోజనాలే లక్ష్యమైతే మా ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.. లేదంటే తక్షణం జీవో ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఇండియా కూటమిపై 4 ఎఫ్ఐఆర్‌లు!



న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (ఇది కద నిజం): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాలకు వ్యతిరేకంగా 'ఇండియా' కూటమి నిర్వహించిన నిరసన ర్యాలీపై ఢిల్లీ పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టారు. సోమవారం లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు, నాయకులు కాన్‌స్టిట్యూషన్ క్లబ్ నుంచి సుప్రీంకోర్టు వరకు చేపట్టిన భారీ ప్రదర్శనపై మొత్తం నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు ఢిల్లీ పోలీసు వర్గాలు వెల్లడించాయి. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా అమలులో బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 నిబంధనలను, నిషేధాజ్ఞలను ఉల్లంఘించి కన్నాట్ ప్లేస్, చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రదర్శనలు నిర్వహించారనే అభియోగాలపై ఈ కేసులు నమోదయ్యాయి.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదు కాగా, మందిర్ మార్గ్, బారాఖంబా రోడ్ పోలీస్ స్టేషన్ లో ఒక్కొక్కటి చొప్పున మొత్తం నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ర్యాలీ సందర్భంగా అనుమతి లేని ప్రాంతాల్లోకి చొచ్చుకెళ్లడం, బారికేడ్లను దాటడం, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగించడం వంటి ఉల్లంఘనలను ఎఫ్ఐఆర్‌లలో ప్రధానంగా ప్రస్తావించారు. తిలక్ మార్గ్, బారాఖంబా పరిధిలో నమోదైన కేసుల్లో ఆందోళనకారుల తీరుపై పోలీసులు పూర్తి వివరాలను నమోదు చేయగా, రాజకీయ ర్యాలీపై ఏకకాలంలో నాలుగు పీఎస్‌లలో క్రిమినల్ కేసులు నమోదు కావడం జాతీయ రాజధాని రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
బుధవారం 14-10-2026

యాదాద్రి పాలకమండలి సమావేశంలో కీలక నిర్ణయాలు

- మీడియా ప్రశ్నలపై వాగ్వాదం





ఇది కద నిజం, యాదాద్రి :యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్తల పాలకమండలి మూడో సమావేశం చైర్మన్ సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఆలయ అభివృద్ధికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. యాదగిరిగుట్ట అనుబంధ ఆలయమైన పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు చైర్మన్ తెలిపారు. రాయగిరి సమీపంలోని ఆర్చిని తొలగించి, ఆధునిక హంగులతో నూతన ఆర్చిని ఏర్పాటు చేసేందుకు తీర్మానం చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 30వ తేదీన నిత్య కల్యాణ మండపానికి భూమిపూజ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్తీక మాసం సందర్భంగా వచ్చే నెల 21 నుంచి 23వ తేదీ వరకు కార్తీక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. దేవస్థానంలో ఎలాంటి స్కాములు, స్కీములు ఉండవని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, ఇటీవల విడుదల చేసిన కరపత్రంపై విలేకరులు చైర్మన్‌ను ప్రశ్నించగా, పాలకమండలి సభ్యుడు గుండా మల్లయ్య మధ్యలో జోక్యం చేసుకున్నారు. మీడియా గాలి వార్తలు రాస్తోందంటూ విలేకరులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో సమావేశంలో కొంతసేపు వాగ్వాద వాతావరణం నెలకొంది.

పిట్లం రైతులకు 40 శాతం రాయితీపై శనగ విత్తనాలు

- వరి బదులు తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు సాగు చేయాలి: మండల వ్యవసాయ అధికారి

ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా :కామారెడ్డి జిల్లా పిట్లం మండల రైతులకు 40 శాతం రాయితీపై శనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు నకళ్లతో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో తమ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు. 25 కిలోల శనగ విత్తనాల పూర్తి ధర రూ.2,500 కాగా, ప్రభుత్వం రూ.1,000 రాయితీ కల్పిస్తోంది. రైతులు రూ.1,500 చెల్లించి విత్తనాలను పొందవచ్చని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం, భూగర్భ జలాలు అడుగంటిపోతున్న పరిస్థితుల నేపథ్యంలో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే శనగ వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు.ధరలు, రాయితీ వివరాలను స్పష్టంగా చూపండి

కంబాపూర్‌లో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార పంపిణీ



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా :కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కంబాపూర్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో దసరా సెలవుల సందర్భంగా గర్భిణులు, బాలింతలు, ప్రీ ప్రైమరీ పిల్లలకు టి.హెచ్.ఆర్. కార్యక్రమంలో భాగంగా పప్పు, బియ్యం, గుడ్లు, పాలు, నూనె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత శ్రావణ్ దేశాయ్, అంగన్‌వాడీ టీచర్, గర్భిణులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

పిట్లంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా :కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెత్తర అమావాస్య నుండి ఐదు రోజులపాటు మహిళలు బతుకమ్మ వివిధ ప్రకృతి పూలతో పేర్చి మహిళలు, యువతులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

పిట్లంలో దుర్గామాత భక్తి వెల్లువ

- వందమందితో మాలధారన



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పిట్లం: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో దుర్గామాత నవరాత్రి దీక్షలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సుమారు వందమంది భక్తులు దుర్గామాత మాలధారణ చేసి అమ్మవారి సేవలో నిమగ్నమయ్యారు. భక్తులు కఠిన నియమ నిష్ఠలతో దీక్షను పాటిస్తూ నిత్యం అమ్మవారిని స్మరిస్తూ పూజలు నిర్వహిస్తున్నారు. దుర్గామాత శక్తి, ధైర్యం, ధర్మానికి ప్రతీకగా భక్తుల విశ్వాసం. దుష్టశక్తులపై విజయం సాధించి, లోకానికి శాంతి సౌభాగ్యాలను ప్రసాదించే జగజ్జననిగా అమ్మవారిని కొలుస్తూ భక్తులు తమ జీవితాలను భక్తిమార్గంలో నడిపిస్తున్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు కలగాలని ప్రార్థిస్తున్నారు. మాలధారణలు, నవరాత్రి దీక్షలతో పిట్లం మండల కేంద్రంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది.

మోస్రా లో వైభవంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు







ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా: నిజామాబాద్ జిల్లా మోసరా మండల కేంద్రంలో నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భక్తులకు అన్నప్రసాదాన్ని అందిస్తున్నారు. అమ్మవారి నామస్మరణతో మోసరా మండల కేంద్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు మాలధారణ దుర్గామాత స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి మున్సిపల్ చైర్ పర్సన్ రేసులో టీడీపీ మహిళా నాయకురాలుచాపల లీలా ప్రశాంతి



ఇది కద నిజం:చింతలపూడి మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం కోసం పోటీ ఆసక్తికరంగా మారుతోంది, టీడీపీ మహిళా నాయకురాలు చాపల లీలా ప్రశాంతి చైర్ పర్సన్ ఆశావహిగా బరిలోకి దిగారు, ఎస్సీ లో బలమైన మహిళ నాయకురాలిగా గుర్తింపు, అధిష్టానం అండదండలు ఆర్థిక వనరులు, అంగ బలం ఉన్న లీలా ప్రశాంతి కి చింతలపూడి నగర పంచాయతీ సీటు దక్కవచ్చని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించిన లీలా ప్రశాంతి, చివరి నిమిషంలో అవకాశం దక్కకపోవడంతో వెనక్కి తగ్గారు, ప్రస్తుతం మున్సిపల్ చైర్ పర్సన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో మళ్లీ తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు, పార్టీ కోసం చేసిన సేవలు, మహిళా నాయకురాలిగా ఉన్న పట్టు, రిజర్వేషన్ అంశం కలిసి రావడంతో ఈసారి తనకు అవకాశం మెండుగా దక్కుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఏపీ-తమిళనాడు ముఖ్యమంత్రులు చంద్రబాబు-విజయ్ భేటీ

- గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై చర్చ
- చెన్నై తాగునీటి అవసరాలు తీర్చాలని కోరిన తమిళనాడు సీఎం



ఇది కద నిజం, అమరావతి, అక్టోబర్ 13: విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనేందుకు విజయవాడ వచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి సి జోసెఫ్ విజయ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. మంగళవారం క్యాంప్ ఆఫీసుకు వచ్చిన సీఎం విజయ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు ముఖ్యమంత్రులు పలు అంశాలపై అధికారులతో కలిసి చర్చించారు. ప్రధానంగా గోదావరి-కావేరి నదుల అనుసంధానం ఆవశ్యకతను సీఎం చంద్రబాబు సమావేశంలో వివరించారు. నదుల అనుసంధానం కరువుకు శాశ్వత పరిష్కారంగా అభివర్ణించారు. మరోవైపు తెలుగు గంగ ద్వారా చెన్నైకు మరింతగా తాగునీరు విడుదల చేయాలని సీఎం విజయ్ కోరారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో కృష్ణా జలాలు తగ్గడం, తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొన్నప్పటికీ చెన్నయ్ దాహార్తి తీర్చే విషయంలో ఏపీ ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే 4.08 టీఎంసీల నీటిని చెన్నై నగరానికి విడుదల చేసినట్టు సీఎం చంద్రబాబు చెప్పారు. నీటి లభ్యత, అవసరాలకు అనుగుణంగా మరికొంత నీటిని విడుదల చేయడంపైనా ఆలోచన చేస్తామని చెప్పారు.

ఉపాధి హామీ పథకం ఎఫ్‌టీఈ ఉద్యోగులకు గ్రాట్యుటీ మంజూరు”



సత్తుపల్లి/వేంసూరు,అక్టోబర్13(ఇది కద నిజం) న్యూస్: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న 3,874 మంది ఫిక్స్‌డ్ టెన్యూర్ ఉద్యోగులకు గ్రాట్యుటీ మంజూరు చేస్తూ ప్రజా ప్రభుత్వం జీవో జారీ చేసింది. మంత్రి సీతక్క చొరవతో దాదాపు 20 ఏళ్లుగా ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి ఫలితం లభించిందని వేంసూరు కు చెందిన టీజీఆర్‌డీ (వీబీ జీ రామ్ జీ) జేఏసీ రాష్ట్ర నాయకులు ఎండీ జలీల్ ఖాన్ మీడియాకు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పదవీ విరమణ సమయంలో కనీసం రూ.4 లక్షలు, పదేళ్ల సర్వీసు పూర్తిచేసిన ఉద్యోగులకు రూ.10 లక్షల నుంచి రూ.16 లక్షల వరకు ప్రయోజనం కలిగే అవకాశం ఉందన్నారు. ఉద్యోగుల హక్కులు, ఆత్మగౌరవానికి ప్రాధాన్యతనిస్తూ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, కమిషనర్ దివ్య నటరాజన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ దర్శనం చేసుకున్న తమిళనాడు సీఎం టీవీకే విజయ్



ఇది కద నిజం:విజయవాడ పర్యటనలో ఉన్న తమిళనాడు ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు, ఆలయానికి చేరుకున్న విజయ్ కు ఆలయ అర్చకులు, అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆయనను చూసేందుకు ఆసక్తి చూపారు, అమ్మవారి దర్శనం అనంతరం విజయ్ విజయవాడలో తన తదుపరి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

చింతలపూడిలో భారీగా

అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం

- ఒకరిపై కేసు నమోదు



ఇది కద నిజం ,చింతలపూడి: ఏలూరు జిల్లా చింతలపూడి నగర పంచాయతీ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. విజిలెన్స్, రెవెన్యూ మరియు పౌరసరఫరాల శాఖ అధికారులు సంయుక్తంగా ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో సుమారు 28 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ నిల్వలకు బాధ్యుడిగా గుర్తించిన వేణు అనే వ్యక్తితో పాటు పట్టుబడిన బియ్యాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం.ఈ ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ జరుపుతున్నట్లు సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియవలసి ఉంది

ఆది సేవా కేంద్రాన్ని సందర్శించిన ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో.. సేవలపై ఆరా!

- గిరిజనులకు ప్రభుత్వ సేవలు సులభంగా అందించాలి..



ఇది కద నిజం వాజేడు, అక్టోబర్ 13: ములుగు జిల్లా వాజేడు మండలంలోని ఆది సేవా కేంద్రాన్ని (ASK) ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని కార్యాలయ నిర్వహణ, సిబ్బంది విధులు, ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సేవలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్రానికి వచ్చిన ప్రజలతో పీఓ నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. గిరిజన ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ ప్రభుత్వ సేవలు సులభంగా అందుతున్నాయా లేదా అనే అంశాలపై ఆరా తీశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, వారికి అవసరమైన సేవలు ఒకే కేంద్రం ద్వారా అందేలా ఆది సేవా కేంద్రాలు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. గిరిజన ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం, వారి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై కేంద్రం పనితీరును పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేస్తూ, కేంద్రానికి వచ్చే వారి అవసరాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

సుదీర్ఘకాల విద్యుత్ లైన్ల సమస్యకు పరిష్కారం..

- మంత్రి సీతక్క చొరవతో రూ.3 కోట్ల నిధులు మంజూరు
- ములుగు ప్రజల భద్రతకు పెద్దపీట..
- మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు

ఇది కద నిజం ఏటూరునాగారం అక్టోబర్ 13:



ములుగు నియోజకవర్గ ప్రజలు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న విద్యుత్ లైన్ల సమస్య పరిష్కారానికి మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకోవడం అభినందనీయమని ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు అన్నారు. నివాస ప్రాంతాల మీదుగా వెళ్తున్న విద్యుత్ లైన్లను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్ల నిధులు మంజూరు చేస్తూ విద్యుత్ శాఖ ఉత్తర్వులు జారీ చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ లైన్ల మార్పునకు నిధులు మంజూరు చేయించాలని కృషి చేసిన మంత్రి సీతక్కకు, ఆమె విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు ములుగు జిల్లా ప్రజల తరఫున చిటమట రఘు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో విద్యుత్ లైన్ల మార్పు పనులు పూర్తయితే ప్రజలకు భద్రత పెరగడంతో పాటు, దీర్ఘకాలంగా ఎదురవుతున్న ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలియజేశారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
బుధవారం 14-10-2026

సినిమా న్యూస్



ధైవిక శక్తి డేంజర్ మిస్టరీ!

హీరో ఆది సాయి కుమార్ వరుస సినిమాలతో ఫుల్ జోష్‌లో దూసుకుపోతున్నారు. ఇటీవల 'శంబాల' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఆయన, ఇప్పుడు మరోసారి అదే సక్సెస్‌ఫుల్ టీమ్‌తో కలిసి సరికొత్త ప్రాజెక్ట్ చేయడానికి సిద్ధమయ్యారు. నవరాసన్ దర్శకత్వంలో ప్రశాంత్ జి రుద్రప్ప అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇది పూర్తిగా ఒక భారీ పాన్-ఇండియా మైథలాజికల్ మిస్టికల్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కుతోంది. ఇక ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తుండటం విశేషం. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. తాజాగా ఒక భారీ అప్డేట్ రాబోతున్నట్లు హీరో ఆది సాయి కుమార్ తన సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను అక్టోబర్ 20న విడుదల చేయబోతున్నట్లు వెల్లడించారు.

ఈ దసరా పండుగ సందర్భంగా ఒక అద్భుతమైన కొత్త అధ్యాయం మొదలుకాబోతోందని ఆయన తెలిపారు. "విశ్వాసమే పునాది.. రహస్యాల ఆవరణ.. ఒక దైవిక శక్తి.. అంతుచిక్కని రహస్యం.. మునుపెన్నడూ లేని ఒక అద్భుతమైన సినిమాటిక్ అనుభవం" అంటూ ఆది పెట్టిన క్యాప్షన్ సినిమాపై అంచనాలను విపరీతంగా పెంచేస్తున్నాయి. నిజంగా కన్నుల పండువగా ఉండే ఒక అద్భుతమైన దృశ్యాన్ని వెండితెరపై వీక్షించడానికి సిద్ధంగా ఉండాలని ఆయన రాసుకొచ్చారు. ఇక విడుదల చేసిన గ్లింప్స్‌లో ఓ ఎండిపోయిన చెట్టు కింద ఉన్న పుట్టపై అందరి దేవుళ్లకు సంబంధించిన అయుధాలు ఉండగా.. త్రిశూలాన్ని చుట్టుకుంటూ పైకి వచ్చిన నాగు పాము నాలుక బయటకు పెట్టి భయాందోళనకు గురి చేసేలా ఉంది. ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అంచనాలను రెట్టింపు చేస్తోంది.

'రుక్మిణి'గా బాలీవుడ్ బ్యూటీ!

నేచురల్ స్టార్ నాని నిర్మాణంలో.. నితిన్ హీరోగా చేస్తున్న క్రేజీ ప్రాజెక్టు 'అలియాస్ రుక్మిణి'. ఈ సినిమాలో రుక్మిణి పాత్రలో ఏ హీరోయిన్ నటిస్తుందా అనే సస్పెన్స్‌కు తాజాగా తెర దించారు మేకర్స్. ఇందులో నితిన్ సరసన హీరోయిన్‌గా బాలీవుడ్ ప్రముఖ నిర్మాత సాజిత్ నాడియాడ్‌వాలా మేనకోడలు ఆఫియా సయ్యద్ నటిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఓ స్పెషల్ గ్లింప్ చేస్తూ.. 'కృష్ణుడి ప్రాణప్రదం.. ఏమాత్రం దాపరికం లేని, నిర్భయమైన, అత్యంత ప్రత్యేకమైన వ్యక్తిత్వం..!! ఆమెనే మన 'రుక్మిణి'.. రుక్మిణిగా ఆఫియా సయ్యద్‌ను పరిచయం చేసుకుందాం. అలియాస్ రుక్మిణి యొక్క ప్రాణం ఆమెనే..' అంటూ తెలిపారు. ప్రజెంట్ ఈ గ్లింప్స్ వైరల్ అవుతూ విశేషంగా ఆకట్టుకుంటోంది. కాగా.. మలయాళంలో బ్లాక్‌బస్టర్ హిట్ అయిన 'ప్రేమలు' సినిమాకు హిందీ రీమేక్‌గా వచ్చిన 'ప్రేమ్ కీటాను' చిత్రంతో ఈ ఆఫియా సయ్యద్ హీరోయిన్‌గా పరిచయమైంది. కానీ ఈ సినిమా పెద్దగా హిట్ అందుకోలేదు. మరి తెలుగులో అలియాస్ రుక్మిణితో ఎంట్రీ ఇస్తున్న ఈ అమ్మడుకి ఇక్కడ ఎలాంటి సక్సెస్ దక్కుతుందో వేచి చూడాల్సి ఉంది.



'మహావిజేత'గా ప్రిన్స్ విశ్వరూపం!

'బస్‌స్టాప్' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన యంగ్ హీరో ప్రిన్స్, తన తొలి చిత్రంతోనే యూత్‌ను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించినప్పటికీ సరైన హిట్ అందుకోలేకపోయారు. అయినప్పటికీ వెనకడుగు వేయకుండా, హీరోగా చేస్తూనే మరోవైపు క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, విలన్‌గా విభిన్న పాత్రలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నారు. ఇటీవల 'అనుమాన పక్షి' చిత్రంతో మెప్పించిన ఆయన ఇప్పుడు పూర్తిగా ఒక ఇంటెన్స్ యాక్షన్ డ్రామాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ సోషల్ మీడియాలో షేర్ చేయగా, విపరీతమైన హైప్ క్రియేట్ చేస్తోంది. 'మహా విజేత' అనే ఆసక్తికరమైన టైటిల్‌తో ఈ చిత్రం తెరకెక్కుతోంది.



"ఒక ఉద్వేగభరితమైన కొత్త రూపం.. ఒక తీవ్రమైన కొత్త ప్రపంచం.. మిమ్మల్ని ఉత్కంఠభరితమైన ఉద్వేగంలో ముంచెత్తే ఒక మిషన్ రాబోతోంది" అంటూ వదిలిన క్యాప్షన్ సినిమాపై అంచనాలను పెంచేస్తోంది. విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రిన్స్ లుక్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. జాకెట్ ధరించి, చేతిలో గన్ పట్టుకుని యుద్ధానికి సిద్ధమైన సైనికుడిలా ఆయన పరుగులు పెడుతుండగా.. వెనకాల మంటలు ఎగిసిపడుతున్న నేపథ్యం సినిమాలోని యాక్షన్ ఏ స్థాయిలో ఉండబోతుందో స్పష్టం చేస్తోంది. లైట్‌స్టోర్మ్ సెల్యూలాయిడ్స్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ మూవీని నిర్మిస్తుండగా, అనిల్ కుమార్ రవికాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాతో ప్రిన్స్ పూర్తిస్థాయిలో మాస్ హీరోగా సక్సెస్ అందుకుంటారని అభిమానులు భావిస్తున్నారు.

టాలీవుడ్ నుంచి కోలీవుడ్ వరకు

ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయారు కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్. ఇండస్ట్రీకి వచ్చిన తక్కువ కాలంలోనే తన అందం, అభినయంతో వరుస బ్లాక్ బస్టర్లు అందుకుంటూ దూసుకెళ్తున్న ఈ అమ్మడుకి ఇప్పుడు తెలుగులో మరో బంపర్ ఆఫర్ వచ్చినట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు చర్చనీయాంశంగా మారాయి. '96', 'మెయ్యళగన్' వంటి అద్భుతమైన భావోద్వేగ చిత్రాలను తెరకెక్కించిన ప్రముఖ దర్శకుడు ప్రేమ్‌కుమార్ దర్శకత్వంలో నేచురల్ స్టార్ నాని హీరోగా ఒక కొత్త సినిమా తెరకెక్కబోతుండగా.. ఇందులో రుక్మిణి హీరోయిన్‌గా ఎంపిక అయినట్లు టాక్.

మనసుకు హత్తుకునే ప్రేమకథ

ఇది పూర్తిగా మనసుకు హత్తుకునే సున్నితమైన లవ్ స్టోరీ అని సమాచారం. ఈ చిత్రంలో రుక్మిణి పాత్ర చాలా బలంగా, ఎంతో ప్రాధాన్యతతో ఉండబోతుందట. ఆ పవర్‌ఫుల్ పాత్ర కోసం మేకర్స్ రుక్మిణి వసంత్‌ను ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన 'డ్రాగన్' ప్రాజెక్ట్‌లో నటిస్తున్న ఈ భామ ఖాతాలో.. ఇప్పుడు నాని సినిమా కూడా చేరడం విశేషం. ఏకంగా టాలీవుడ్ స్టార్ హీరోలతో వరుస సినిమాలు చేస్తూ దూసుకెళ్తున్న రుక్మిణి వసంత్ క్రేజ్ చూస్తుంటే తెలుగులో ఆమె హవా త్వరలోనే మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది.



'ట్రైన్' రిలీజ్ డేట్ ఫిక్స్!

తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతి నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'ట్రైన్' విడుదల తేదీ ఖరారైంది. చాలా కాలంగా వాయిదా పడుతూ వస్తున్న ఈ సినిమాను 2026 డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ విషయాన్ని విజయ్ సేతుపతి సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించారు. విడుదల తేదీతో పాటు కొత్త పోస్టర్‌ను కూడా పంచుకున్నారు. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. డిసెంబర్ మొదటి వారంలో ప్రభాస్ నటిస్తున్న 'ఫౌజీ' విడుదలవుతుందని అభిమానులు ఆశించినప్పటికీ, ఆ సినిమా వాయిదా పడినట్లు సమాచారం.

ఈ నేపథ్యంలో డిసెంబర్ 4న పలు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. నితిన్ నటించిన 'అలియాస్ రుక్మిణి', నాగచైతన్య ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'వృషకర్మ', విశ్వక్ సేన్ నటిస్తున్న 'లెగసీ' చిత్రాలు అదే తేదీన విడుదల కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు విజయ్ సేతుపతి 'ట్రైన్' కూడా అదే రోజున విడుదలకు సిద్ధమవడంతో బాక్సాఫీస్ వద్ద పోటీ మరింత ఆసక్తికరంగా మారింది. విజయ్ సేతుపతికి తమిళంతో పాటు తెలుగులోనూ అభిమానులు ఉండటంతో, ఈ సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు కూడా వస్తే ఇతర చిత్రాలకు పోటీ ఎదురయ్యే అవకాశం ఉంది. అయితే, అన్ని సినిమాల విడుదల తేదీలపై ఆయా చిత్ర బృందాల తాజా అధికారిక ప్రకటనలను బట్టి పూర్తి స్పష్టత రానుంది.

'ట్రైన్' సినిమాకు దర్శకుడు మిస్కిన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి ఆయనే సంగీతాన్ని కూడా అందిస్తున్నారు. వి క్రియేషన్స్ పతాకంపై కలైపులి ఎస్. థాను నిర్మిస్తున్నారు. విజయ్ సేతుపతితో పాటు శ్రుతి హాసన్, నాజర్, డింపుల్ హయతి, జయరామ్, నరైన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విజయ్ సేతుపతి విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మిస్కిన్ దర్శకత్వంలో రూపొందుతున్న 'ట్రైన్'లో ఆయన ఎలాంటి పాత్రలో కనిపిస్తారన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా ఇప్పుడు ప్రకటించిన తేదీకి విడుదలవుతుందా అన్నది కూడా చూడాలి.

'కల్కి 2'లో సాయి పల్లవి ఎంట్రీ!

పాన్-ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక సిక్వెల్ చిత్రం 'కల్కి 2'కు సంబంధించి ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి కొనసాగింపుగా వస్తున్న ఈ సీక్వెల్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ప్రభాస్ ఇతర సినిమాల కమిట్‌మెంట్ల కారణంగా ఈ ప్రాజెక్ట్ షూటింగ్ కొద్దిగా నెమ్మదిగా సాగుతున్నట్లు తెలుస్తోంది.

అయితే ఈ చిత్రంలో కీలకమైన పాత్ర కోసం ప్రముఖ నటి సాయి పల్లవి ఎంపికైన విషయం తెలిసిందే. వాస్తవానికి ఆమె ఈ అక్టోబర్ నెలలోనే సినిమా షూటింగ్ సెట్స్‌లో జాయిన్ కావాల్సి ఉండగా, మేకర్స్ ప్లాన్‌లో స్వల్ప మార్పులు జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం సాయి పల్లవి తాను నటిస్తున్న 'రామాయణం' సినిమా ప్రమోషన్లు మరియు ఇతర కార్యక్రమాలపై పూర్తి దృష్టి పెట్టారు. ఈ పవిత్ర పౌరాణిక చిత్రం నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో, ఆ సినిమా రిలీజ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఆమె 'కల్కి 2' షూటింగ్ షెడ్యూల్‌లో అడుగుపెట్టనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక క్లారిటీ రానుంది.

